


## మెనూ సక్రమంగా అమలుచేయాలి


రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంఈఓ రామారావు

ముదినేపల్లి రూరల్: మెనూ ప్రకారం మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఎంఈఓ డి.రామారావు ఉపాధ్యాయులకు సూచించారు. వడాలి జెడ్పీ హైస్కూల్‌ను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు, వంట ఏజెన్సీ నిర్వాహకులకు సూచనలు చేశారు. విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారం భోజనాన్ని తయారుచేయాలన్నారు. పాఠశాల రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. సీనియర్ ఉపాధ్యాయుడు సీహెచ్ నాగమల్లేశ్వరరావు పాఠశాల ప్రగతిని ఎంఈఓకు వివరించారు.

## విద్యార్థులకు భోజనం ప్లేట్ల పంపిణీ



ముదినేపల్లిరూరల్: మండలంలోని కాకరవాడ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు దాత భోజనం ప్లేట్లు, గ్లాసులు, పరీక్షల ప్యాడ్లు శనివారం అందజేశారు. గ్రామానికి చెందిన అట్లూరి రామకోటయ్య, హైమావతి దంపతుల జ్ఞాపకార్థం కుమారుడు రామకృష్ణయ్య నూతన సంవత్సర కానుకగా వీటిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కాగిత రామరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ సునీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

































































# రీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



యలమర్రు రీ సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ నాగభూషణం

యలమర్రు(పెదపారుపూడి): రీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వి.నాగభూషణం అన్నారు. మండలంలోని యలమర్రు జరుగుతున్న రీ సర్వేను ఆయన శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. రీ సర్వే ద్వారా ఏళ్లగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించుకోవాటానికి రైతులకు మంచి అవకాశం వచ్చిందన్నారు. పొలాల్లో చేర్పులు, మార్పులు, సరిహద్దుల సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. మండలంలోని వెంట్రప్రగడ యలమర్రులో రీ సర్వే జరుగుతుందని రైతులు ఉపయోగించుకోవాలని కోరారు.

# 3 నుంచి క్రికెట్ టోర్నమెంట్

ముదినేపల్లిరూరల్: సంక్రాంతి పండుగ సందర్భంగా యువత జూదాల వైపు మళ్లకుండా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ షణ్ముఖసాయి శనివారం తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు యువత పేకాట, కోడిపందేలు ఇతర జూదాల వైపు మళ్లకుండా పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 3 నుంచి మండలంలోని గురజలో మండలస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతిగా రూ.25 వేలు, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.15 వేలు, రూ.10 వేలు అందజేస్తామన్నారు. మండలంలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపే టీమ్‌లు సెల్ నంబర్ 96765 16572లో సంప్రదించాలని కోరారు.






























































## సత్ప్రవర్తనతో మంచి జీవనం సాగించాలి


న్యాయ విజ్ఞాన సదస్సులో జడ్జిలు షణ్ముఖరావు, శ్రీహరి

కైకలూరు: క్షణికావేశంలో చిన్నచిన్న తప్పులకు జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు సత్ప్రవర్తనతో మంచి జీవనం సాగించాలని కైకలూరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.షణ్ముఖరావు చెప్పారు. కైకలూరు సబ్‌జైలును జూనియర్ సివిల్ కోర్టు జడ్జితో కలిసి శనివారం పరిశీలించారు. ఖైదీలకు అందుతున్న భోజనం, గదులు, ఇతర అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ప్రతి ఒక్కరూ చట్టాలపై కనీస అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. ఆర్థిక స్థోమత లేని ఖైదీలకు కోర్టులు న్యాయవాదిని సమకూర్చుతోందన్నారు. కోర్టు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ బొత్స అప్పారావు, న్యాయవాదులు ఎంవీవీ.సత్యనారాయణ, పి.పవన్‌కాంత్ పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు అనుసరణీయం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పసుమర్రు(పామర్రు): ఏసు క్రీస్తు బోధనలు అనుసరణీయమని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ తెలిపారు. మండల పరిధి పసుమర్రు గ్రామ శివారు గంగులవాని చెరువు వద్ద షకీనా ప్రార్థనా మందిరం నాలుగవ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. అనంతరం నిర్వహించిన ప్రతిష్ఠ, ఆరాధన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, పార్టీ నాయకులు, క్రీస్తు విశ్వాసులు పాల్గొన్నారు.

































# నేటి నుంచి పింఛన్ల పంపిణీ

గుడివాడటౌన్(నందివాడ): అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.2,750 పింఛన్ అందజేయాలని నందివాడ మండల ఎంపీడీఓ బీవై విష్ణుప్రసాద్ అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా అన్ని విభాగాలకు చెందిన వారికి పెన్షన్ రూ 2,500 నుంచి రూ 2,750కి పెంచారన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ విష్ణుప్రసాద్

శనివారం నుంచి పింఛన్లను రూ.2,750 పంపిణీ చేయాలని చెప్పారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**చెరువులు నింపండి**

ఈనెల 1వ తేదీ నుంచి ప్రభుత్వం పంటకాల్వల ద్వారా పంచాయతీ చెరువులు నింపుకునేందుకు నీటిని విడుదల చేస్తున్న నేపథ్యంలో గ్రామ కార్యదర్శులు అప్రమత్తం కావాలన్నారు. చెరువులు నింపుకునేందుకు కావలసిన వసతులను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. అవసరమైతే అద్దెకు ఇంజన్లు కూడా తీసుకుని ప్రతి చెరువు పూర్తిగా నిండేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ జి శ్రీనివాసరావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### మున్సిపల్ కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్

**గుడివాడరూరల్:** నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని మున్సిపల్ కమిషనర్ పి.సంపత్‌కుమార్ ఆకాంక్షించారు. స్థానిక పురపాలక సంఘ కౌన్సిల్ హాల్‌లో పురపాలక సంఘ పబ్లిక్ హెల్త్ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో కమిషనర్ పాల్గొని కేక్ కట్ చేసి అధికారులు, సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

**పామర్రు:** మద్యం సేవించి వాహనాలను నడిపే వారిపై చర్యలు తీసుకుంటామని పామర్రు ఎస్‌ఐ అవినాష్ హెచ్చరించారు. స్థానిక మానవతా సేవాసంస్థ సర్వసభ్య సమావేశంలో ఎస్‌ఐ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారులపై స్థానిక రోడ్లపై నూతన సంవత్సర వేడుకలు నిషేధమన్నారు. ప్రమాదాలు జరిగే ప్రదేశాల వద్ద తగిన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్‌ను కట్‌చేశారు. మానవతా అధ్యక్షుడు బొమ్మారెడ్డి కోటిరెడ్డి, చైర్మన్ శీతాల ప్రసాద్, డైరెక్టర్ పీఎంఎస్‌ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ దాసరి వెంకటరత్నం, కన్వీనర్ ఎస్.త్రివిక్రమరావు, కార్యదర్శి ఏ.బాలుడు, కో కన్వీనర్ వైఎస్ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

### నూతన సంవత్సర సందడి



తోట్లవల్లూరులో మిఠాయి దుకాణం వద్ద వినియోగదారుల రద్దీ

**కైకలూరు/తోట్లవల్లూరు/పామర్రు:** కొత్త ఏడాదికి స్వాగతం చెబుతూ, పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ పల్లెల్లో నూతన సంవత్సర సందడి కనిపించింది. శనివారం రాత్రి నుంచి హ్యాపీ న్యూ ఇయర్ అంటూ యువత సందడి చేసింది. కైకలూరులో బేకరీలు, పలావు బండ్లు, పూలబొకేలు, స్వీట్లు, మద్యం దుకాణాలు, వస్త్ర, ఫ్యాన్సీ దుకాణాల వద్ద వినియోగదారుల రద్దీ నెలకొంది. రంగవల్లుల రంగు పొడర్ల విక్రయాలు జోరుగా సాగాయి. మహిళలు అందమైన ముగ్గులను ఇంటి ముందట వేశారు. పోలీసులు మద్యం సేవించి వాహనాలతో నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. లౌడ్ స్పీకర్లు పెట్టి ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. కోవిడ్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు.

# కన్వీనర్లు, వలంటీర్లు సమన్వయంతో పని చేయాలి

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



పెనుమత్సలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, వేదికపై ప్రజాప్రతినిధులు

**పామర్రు:** సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు సమన్వయంతో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ తెలిపారు. స్థానిక ఆరేపల్లి కల్యాణ మండపంలో శనివారం గ్రామ సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైలే మాట్లాడుతూ.. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలా వలంటీర్లు పని చేస్తున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన ప్రతి పథకాన్ని ప్రజల వద్దకు చేరవేస్తున్నారని చెప్పారు. వలంటీర్లకు చేదోడుగా ఉండేందుకు గ్రామ సచివాలయ కన్వీనర్లను నియమించామన్నారు. పింఛన్లు గతంలో 2,500 అందజేసే వారిని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు రూ.2,750లను జనవరి 3వ తేదీ నుంచి 9 వరకు పంపిణీ చేస్తామని చెప్పారు. ఒక్కో సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లను నియమించామన్నారు. పార్టీ ఆదేశాల మేరకు జనవరి 6 నుంచి 20వ తేదీ లోపుగా గృహ సారథులను ఎంపిక చేస్తామన్నారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఏ.రమాదేవి, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు కె.కస్తూరి, డి.బాల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీలు టి.శ్రీనివాసరావు మహేష్, రత్నకుమారి, మల్లేశ్వరరావు, నాయకులు ఏ.శ్రీనాథ్‌రెడ్డి, బి.నారాయణరెడ్డి, సర్పంచ్‌లు దిరిశం రత్నకుమారి, జి.విజయభారతి, బందెల జర్సీశాంతకుమారి, శ్రీలక్ష్మి, ముప్పిడి శ్రీనవత, పి.త్రినేత్రి, కె.వెంకటేశ్వరరావు, బి.అప్పిరెడ్డి, ఎం.అంజిరెడ్డి, ఏ.శ్రీహరి, వై.శ్రీనివాసరావు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

**విప్లవాత్మక మార్పులు**

**మొవ్వ:** అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ వైఎస్సార్ సీపీ అని.. పరిపాలనలో విప్లవాత్మక మార్పులతో సీఎం ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. మొవ్వ గ్రామంలోని కల్యాణ మండపంలో మండల వలంటీర్ల, సచివాలయ కన్వీనర్ల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే కైలే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు పార్టీకి రెండు కళ్లులాంటి వారని ప్రభ్వుతం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, మొవ్వ ఎంపీటీసీ, సర్పంచ్‌లు దగాని బాబూజీ, తూముపూర్ణచంద్ర రావు, వైస్ ఎంపీపీ కందుల . వెంకట కోటేశ్వరరావు, నాయకులు మండవ రత్నగిరి, గోగినేని పెరుమాళ్లు, మంద శ్రీనివాసరెడ్డి, లక్ష్మీకాంత్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**ప్రజలకు మెరుగైన సేవలందించండి**

**పమిడిముక్కల:** వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు కలిసి ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఎమ్మెల్యే కైలే కోరారు. మండలంలోని పెనుమత్స గ్రామంలో సచివాలయ కన్వీనర్లు, వలంటీర్ల ఆత్మీయ సమావేశం శనివారం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వలంటీర్ వ్యవస్థతో ప్రజలకు ఇంటి ముంగిటే ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో పరిపాలనను ప్రజలకు చేరువ చేసి పారదర్శకతకు శ్రీకారం చుట్టామన్నారు. సమష్టిగా పని చేస్తూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాసాని వేద సుప్రజ, జెడ్పీటీసీ యేనుగ వెంకట రమణకుమారి, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, ఎంపీటీసీ జె.శృతి, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల లబ్ధితో ఆర్థికాభివృద్ధి

- ఎమ్మెల్యే డీఎన్నార్
- ఆవకూరులో గడప గడపకు మన ప్రభుత్వం

**కైకలూరు(కలిదిండి):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) తెలిపారు. సర్పంచ్ నరహరశెట్టి నరసింహ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆవకూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముందుగా గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాల వద్ద నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన కుటుంబాలకు కరపత్రాలను పంపిణీ చేశారు.

**అర్హతే ప్రామాణికంగా పథకాల అమలు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూర్వం వివిధ పనులకు మండల కేంద్రాలకు ప్రజలు వెళ్లేవారన్నారు. నేడు ప్రభుత్వ సేవలన్నీ గ్రామాల ముంగిటకే వచ్చాయన్నారు. గ్రామాల్లో నిరుద్యోగులకు సచివాలయ ఉద్యోగులగా సీఎం వైఎస్ జగన్ అవకాశం కల్పించారని చెప్పారు. కేవలం అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ప్రతి గ్రామంలోనూ ప్రజలందరూ సీఎం వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆశీర్వదిస్తున్నారన్నారు. అనంతరం గ్రామంలో ఒన్‌టైం సెటిల్‌మెంటు(ఓటీఎస్) గృహ పట్టాలను మహిళలకు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ ఐనాల బ్రహ్మాజీరావు, వైస్ చైర్మన్ రవికుమార్, వైస్ ఎంపీపీలు కనకదుర్గారాణి, నాగలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, నాయకులు చెన్నంశెట్టి కోదండరామయ్య, నీలపాల భోగేశ్వరరావు, చెన్నంశెట్టి సోమేశ్వరరావు, చాన్ బాషా, ఫ్రాన్సిస్, బలే నాగరాజు, దాసి ఏసుబాబు, నున్న భగవాన్, ముంగర గోపాలకృష్ణ, తహసీల్దార్ తేజోమణి, ఎంపీడీఓ జి.సీతారాంకుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఆవకూరులో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

# పేద విద్యార్థులకు ఉన్నత చదువులే లక్ష్యం



కనుమూరులో విద్యార్థులతో ఎంపీపీ అశోక్‌కుమార్, జెడ్పీటీసీ స్వరూపరాణి

**పామర్రు:** పేద విద్యార్థులకు గ్లోబల్ చదువులను దగ్గర చేయాలనే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం డిజిటల్ విధానంలో పాఠ్యాంశాలు బోధించేలా చర్యలు తీసుకుంటోందని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె.స్వరూపరాణిలు అన్నారు. పామర్రు మండలం కనుమూరు గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో 8వ తరగతి చదివే విద్యార్థులకు, టీచర్లకు ఉచితంగా ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తూ జగనన్న అందిస్తున్న ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నతులుగా ఎదగాలని అన్నారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించేలా సన్నద్ధం చేస్తూ సీబీఎస్ఈ సిలబస్ ఆధారంగా యాప్‌లో పాఠ్యాంశాలు రూపకల్పన చేశామని చెప్పారు. పాఠశాల హెచ్‌ఎం ఫణి రాజమోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పేద విద్యార్థులకు తోడ్పాటు**

**కాజ(మొవ్వ):** వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేద విద్యార్థుల ఉన్నతికి ఎంతో తోడ్పాటు ఇస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్‌లను సద్వినియోగించేసుకోవాలని మొవ్వ మండల జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి పేర్కొన్నారు. మొవ్వ మండలం కాజ గ్రామంలోని శ్రీ పేకేటి నరసారెడ్డి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులు 51 మందికి ప్రభుత్వం అందచేసిన ట్యాబ్‌లను, 10వ తరగతి చదువుతున్న 51 మంది విద్యార్థులకు స్ఫూర్తి స్టడీ మెటీరియల్స్‌ని శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భవాని, ఎంపీటీసీ పేకేటి వెంకటలక్ష్మి, ఉప సర్పంచ్ మంద శ్రీనివాసరెడ్డి, హెచ్‌ఎం బండి రమాదేవి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఈశ్వరి, వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పాలసేకరణ ధర పెంపు

**ముదినేపల్లిరూరల్:** కృష్ణ మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో సొసైటీలు సేకరిస్తున్న పాలసేకరణ ధరను ఆదివారం నుంచి పెంచుతున్నట్లు మండలంలోని పలు పాలసంఘాల సొసైటీ అధ్యక్షులు తెలిపారు. మండలంలోని చిగురుకోటలో సంఘాల అధ్యక్షుల సమావేశం శనివారం జరిగింది. జనవరి 1వ తేదీ నుంచి 10.0 వెన్న శాతానికి రూ.73లు ఉన్న ప్రస్తుత ధరకు రూ.5లు పెంచి మొత్తం రూ.78లుగా అందజేస్తామన్నారు. అధ్యక్షులు ఈడే బాబూజీరావు, బొబ్బా వెంకటరత్నం, మరీదు అర్జునరావు, కాగిత సుబ్రహ్మణ్యం, గంగాధరరావు, రామాంజనేయులు పాల్గొన్నారు.

**పాడి రైతులకు తీపి కబురు**

**పామర్రు:** పాడి రైతుల ఆర్థిక అభివృద్ధికి యూనియన్ చేస్తున్న కృషి అభినందనీయమని కృష్ణా మిల్క్ యూనియన్ జిల్లా బోర్డు డైరెక్టర్ బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక గంగానమ్మ గుడి వద్ద ఉన్న పాల సేకరణకేంద్రంలో సంఘ అధ్యక్షులతో సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ యూనియన్ అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు, పాలక వర్గ సభ్యులు పాల రేటును పెంపుదల చేసి తీపికబురు చెప్పారన్నారు. పాడి రైతుల కోసం సబ్సిడీపై దాణా, తెలగపిండి, పచ్చగడ్డి విత్తనాలను అందజేస్తున్నామని చెప్పారు. పాల కేంద్రాల అధ్యక్షులు మోరా సంజీవరెడ్డి, సుధాకర్, వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మారెడ్డి నారాయణరెడ్డి, సంఘ వేతన కార్యదర్శి శ్రీహరి పాల్గొన్నారు.

**పాడి రైతు శ్రేయస్సు ధ్యేయంగా..**

**పెదపారుపూడి:** పాడి రైతుల శ్రేయస్సు ధ్యేయంగా కృష్ణా మిల్క్ యూనియన్ పని చేస్తుందని కృష్ణా మిల్క్ యూనియన్ ట్రస్ట్ డైరెక్టర్ పుఖుకొల్లు రత్న ప్రసాద్(నాని) అన్నారు. మండలంలోని పెదపారుపూడి పాల సొసైటీలో పాడి రైతులు, సంఘ అధ్యక్షులతో శనివారం సమావేశం నిర్వహించారు. పశు వైద్యుడు జయంత్, పాల సొసైటీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట నరసింహారావు,కుర్ర శివప్రసాద్, కనుమూరి వెంకట్రావు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

**గుడివాడరూరల్:** ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలో పలు పాఠశాలల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సమరం ఫెడరేషన్ జెండాను ఆవిష్కరించి విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. పోరాటాల ద్వారా హక్కులు సాధించుకోవాలన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



పామర్రులో స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఎంపీపీ అశోక్, జెడ్పీటీసీ స్వరూపరాణి

**పామర్రు:** జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక సౌజన్యంతో ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందజేశారని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక కంచర్ల రామారావు జెడ్పీ హైస్కూల్‌లోని పదో తరగతి విద్యార్థులకు శనివారం స్టడీ మెటీరియల్ పుస్తకాలను జెడ్పీటీసీ కె.స్వరూపరాణితో కలిసి ఎంపీపీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయుక్తమవుతాయన్నారు. స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణులై ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏ.శ్రీనివాసరావు, ఎంపీటీసీ టి.శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ డి.బాల వెంకటేశ్వరరెడ్డి, ఎంఈఓ విజయలక్ష్మి, హెచ్‌ఎం ఎస్.పద్మజ, ఉపాధ్యాయులు ఆకుల బ్రహ్మయ్య, కొడాలి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

**తోట్లవల్లూరులో అందజేత**

**తోట్లవల్లూరు:** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని వైఎస్సార్ సీపీ నాయకుడు మత్తే విజయనాగరాజు సూచించారు. మండలంలోని పెనమకూరు జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను శనివారం అందజేశారు. నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా తయారు చేయించి పంపిన రీజనింగ్ స్టడీ మెటీరియల్‌ను ఎనిమిదో తరగతి విద్యార్థులకు నాగరాజు పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదువుకుని స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, సైన్స్ ఉపాధ్యాయుడు సీతారెడ్డి పాల్గొన్నారు.

**కైకలూరులో మెటీరియల్ పంపిణీ**



కైకలూరులో విద్యార్థినికి మెటీరియల్ అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

**కైకలూరు:** జిల్లా పరిషత్(కృష్ణా) నిధులతో ముద్రించిన స్ఫూర్తి స్టడీ మెటీరియల్‌ను కైకలూరు జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు జెడ్పీటీసీ సభ్యురాలు కుర్రేళ్ల బేబీ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి శనివారం పంపిణీ చేశారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ విద్యావ్యవస్థకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. విద్యార్థులు నూరు శాత ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కట్టా విష్ణుమూర్తి, స్టాఫ్ కమిటీ సెక్రటరీ బి.శ్యామ్‌సుందర్, ఉపాధ్యాయులు బి.ధనలక్ష్మి, బి.శ్రీనివాసరావు, జె.రామబ్రహ్మం, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, విద్యార్థులు హాజరయ్యారు.

# పర్నాసలో మెగా పశు వైద్యశిబిరం



పశుపోషకులకు మిక్చర్ అందజేస్తున్న ఎంపీపీ పుష్పరాణి, జెడ్పీటీసీ రామకృష్ణ

**గుడివాడరూరల్:** పశువుల ఆరోగ్యం పట్ల పశు పోషకులు శ్రద్ధ వహించాలని ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. మండల పరిధిలోని పర్నాస గ్రామంలో లయన్స్‌క్లబ్ గుడివాడ ప్రగతి ఆధ్వర్యంలో శనివారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు గోళ్ల రామకృష్ణతో కలిసి ప్రారంభించి పశు పోషకులకు మిక్చర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వం పశు పోషకులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. పశు వైద్య శిబిరాన్ని ఉపద్రష్ట వెంకటసత్య గాయత్రి జ్ఞాపకార్థం వారి కుమారులు నిర్వహించడం అభినందనీయమన్నారు. జెడ్పీటీసీ రామకృష్ణ మాట్లాడుతూ.. పాడి, పరిశ్రమలు అభివృద్ధి చెందితే పాడి రైతుల కుటుంబాలు సంతోషంగా ఉంటాయన్నారు. సర్పంచ్ గొర్ల రాజేష్, పశు సంవర్ధక శాఖ ఏడీ లక్ష్మీనారాయణ, పశు వైద్యులు టి.వేణు, వి.హనుమంత రావు, వీణప్రగతి, సెక్రటరీ నల్లూరి శేషగిరిరావు, లయన్స్ నాయకులు ఉపద్రష్ట రాంబాబు, రామధేని వేణుబాబు పాల్గొన్నారు. శిబిరంలో 80 పశువులకు గర్భకోశ వ్యాధులు, నట్టల నివారణ చికిత్సలు చేసి మందులు ఉచితంగా అందజేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తనిఖీలు

**పెదపారుపూడి:** మండలంలోని పెదపారుపూడి, యలమర్రు ఆర్బీకేల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ వి.నాగభూషణం శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెదపారుపూడి కొనుగోలు కేంద్రంలో మాట్లాడుతూ.. ఆర్బీకేలో తీసిన ధాన్యం తేమ శాతం ఫైనల్ అన్నారు. రైస్ మిల్లుల్లో ఎటువంటి తేడావచ్చిన రైతులకు సంబంధం ఉండదన్నారు. ధాన్యం నగదు విక్రయించిన 21 రోజుల్లో రైతుల బ్యాంక్ ఖాతా జమ చేస్తామని చెప్పారు. పెదపారుపూడిలోని రైస్ మిల్లుల్లో ఉన్న ధాన్యాన్ని తహసీల్దార్ పరిశీలించారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**రైతులకు మెరుగైన సేవలు అందించాలి**

**గుడివాడరూరల్:** ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీడీఓ అనగాని వెంకటరమణ పేర్కొన్నారు. మండల పరిధిలోని రామనపూడి గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈసందర్భంగా ధాన్యం కొనుగోలు, ఇతర సమస్యలపై సిబ్బందితో మాట్లాడారు. వ్యవసాయ సహాయకులు రైతులతో స్నేహపూర్వక వాతావరణంలో నడుచుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల సౌకర్యాలను వివరించాలన్నారు. సచివాలయ ఉద్యోగులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.




రామనపూడిలో రైతులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకటరమణ

# వలంటీర్ల సేవలు వెలకట్టలేనివి

ఎమ్మెల్యే డీఎన్నార్




మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్, వేదికపై శివరామకృష్ణ

**కైకలూరు:** సేవాభావంతో ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న వలంటీర్ల సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో మండల వలంటీర్లకు సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి, పార్టీకి అనుసంధానకర్తలుగా గృహ సారథుల వ్యవస్థ జనవరి 6వ తేదీ నుంచి అమలులోకి రానుందన్నారు. వలంటీర్లు గృహ సారథులతో కలసి సమన్వయంతో పనిచేయాలని కోరారు. అదే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెంచిన పింఛను నూతన సంవత్సరం నుంచి అమలులోకి వస్తుందన్నారు. ఇదే ప్రాంగణంలో జనవరి 4న పెంచిన పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ మాదు శివరామకృష్ణ మాట్లాడుతూ.. పార్టీ ఆదేశానుసారం 50 ఇళ్లకు ఇద్దరు చొప్పున గృహ సారథులు, గ్రామ సచివాలయ పరిధిలో ముగ్గురు కన్వీనర్లును నియమించారన్నారు. అందరూ కలసికట్టుగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వడ్డీలు వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ సైదు గాయత్రీ సంతోషి, ఎంపీపీ అడవి కృష్ణ, జెడ్పీటీసీ కుర్రేళ్ల బేబీ, ఏఎంసీ చైర్‌పర్సన్ దండే పుష్పలత, కైకలూరు సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, ఏఎంసీ వైస్ చైర్మన్ జంపన కొండరాజు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భట్రాజు శివాజీ, మండల సర్పంచుల సంఘ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, కో-ఆప్షన్ సభ్యుడు సోమల శ్యామ్‌సుందర్, నాయకులు నిమ్మల సాయి, కూనవరపు సతీష్, దండే రవిప్రకాష్, బోడిచర్ల సురేష్, ఈదా మురళీ, ఎంపీడీఓ కె.రామలింగేశ్వరరావు, ఈఓపీఆర్డీ రవిశంకర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ సారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలుచేయండి

**తోట్లవల్లూరు:** ప్రభుత్వ పథకాల అమలులో గ్రామ సచివాలయ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా అటవీ శాఖాధికారి, గ్రామదర్శిని ప్రత్యేకాధికారి కె.రాజశేఖరరావు సూచించారు. గ్రామదర్శినిలో భాగంగా మండలంలోని ఐలూరు, శివారులోని కనిగిరిలంకలో శనివారం పర్యటించారు. గ్రామ సచివాలయం, ఎంపీయూపీ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలను రాజశేఖరరావు సందర్శించి పరిశీలించారు. ఆయా చోట్ల సిబ్బంది నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకోవటంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. సర్పంచ్ పిరాటి సుజాత, ఈఓపీఆర్డీ రవికాంత్, పంచాయతీ కార్యదర్శి సుభాష్‌కుమార్ పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న డీఎఫ్ఓ రాజశేఖరరావు

## రేపటి నుంచి గ్రామసభలు

**మండవల్లి:** మండలంలోని అన్ని గ్రామాల్లో జనవరి 2వ తేదీ నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ పి.మల్లీశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2న భైరవపట్నం, కానుకొల్లు, మండవల్లి, నుచ్చుమిల్లి, పెరికెగూడెం, ఉనికిలి గ్రామాల్లో, 3న అయ్యవారిరుద్రవరం, చింతపాడు, ఇంగిలిపాకలంక, కొర్లపాడు, తక్కెళ్లపాడు, సింగనపూడి గ్రామాల్లో, 4న అప్పాపురం, గన్నవరం, కొవ్వాడలంక, లింగాల, మూడుతాళ్లపాడు, ప్రత్తిపాడు గ్రామాల్లో, 5న అల్లినగరం, మణుగునూరు, మొఖాసాకలవపూడి, పెనుమాకలంక, పులపర్రు, 6న లోకుమూడి, నందిగామలంక, పుట్లచెరువు, 7న చావలిపాడు, చింతలపూడి, పసలపూడి గ్రామాల్లో గ్రామసభలు జరుగుతాయన్నారు. గ్రామసభలకు మండలంలోని అన్ని శాఖల అధికారులు, వార్డు సభ్యులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొనాలని చెప్పారు.